# గ్రామ పంచాయతీ కార్యదర్శిని విధులనుండి తొలగించండి



**వాస్తవ నేస్తం,జిన్నారం:** మండలంలోని ఊట్ల గ్రామంలో గ్రామ కార్యదర్శి వల్ల గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతుందని ఉట్ల గ్రామస్తులు ఆరోపిస్తూ స్పెషల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. ఊట్ల గ్రామంలో అక్రమ ప్రహరి గోడలు, అక్రమ వెంచర్లు ఏర్పడుతున్న కూడా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న వారికి సపోర్ట్ చేస్తున్న కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, బోగురు సత్యనారాయణ, పూజల శ్రీను, గంటా వెంకటేష్, బోగరు మల్లేష, బుసి గారి బ్యాగరి వెంకటేష్, మీసాల బాలకృష్ణ, కొత్తగూడెం మల్లేశాతదితరులు పాల్గొన్నారు.

# తపాలాశాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోని లబ్దిపొందాలని నిర్మల్ జిల్లా పోస్టల్ సబ్ డివిజన్ పర్యవేక్షణ అధికారి సందీప్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలంలో శుక్రవారం తపాలా శాఖ ప్రవేశ పెట్టిన పథకాల గురించి గ్రామ ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం అందిస్తున్న చిన్న మొత్తాల పొదుపు పథకాలు, రికవరింగ్ డిపాజిట్, సేవింగ్ అకౌంట్స్, పీపీఎఫ్ అకౌంట్స్, టీడీ అకౌంట్స్ లలో చిన్న పెట్టుబడితో అధిక వడ్డీ అందిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కోసం గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెసనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత బీమా పథకం పొంద వచ్చు అని చెప్పారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఐపీపీబీ ద్వారా జనరల్ ఇన్సూ రెన్స్ సంవత్సరానికి రూ. 520 ప్రీమియంతో పది లక్షల భీమా, రు.755 ప్రీమియంతో పదిహేను లక్షల బీమా పొందవచ్చు అని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి తపాలా కార్యాలయంలో ఈ పథకాలు అందుబా టులో ఉ న్నాయి తెలిపారు. ప్రజలు



పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ్, ఐబీపీ మేనేజర్ సాగర్, మెల్ ఓవర్ స్వీప్ మొహమ్మద్ మునీర్, బిపిఎం లు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకుల పాలాభిషేకం

**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించడంతో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు గంగయ్య మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘకాలంగా ఎన్నో పోరాటాలు చేసిన జైలు జీవితాలు గడిపిన ఉద్యమ నాయకుల త్యాగాలను గుర్తు చేశారు. వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలుపరిచి విద్య ఉద్యోగాల్లో మాదిగ ఉపకులాల రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామంచాల లక్ష్మణ్, నాయకులు దోమకొండ సుధాకర్, సుంకే రమేష్,



దొమ్మటి సురేష్, బోర్ర కనకయ్య, భూమన్న, విజయ్ కుమార్ కళ్లేపెల్లిమహేందర్,ప్రశాంత్,దేవేందర్ సుద్దాల రాజు, గాయ్ కాంబ్లే మారుతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం





**వాస్తవ నేస్తం,కోటగిరి:** సుప్రీం కోర్ట్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, పోతంగల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ, ఎంఆర్పిఎస్ నాయకులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, మందకృష్ణ మాదిగ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ మూడు దశబ్దాలుగా చేసిన అనేక పోరాటాలకు ప్రతిఫలం దక్కిందని అసెంబ్లీ ఎన్నికలు ముందు హైదరాబాద్ లో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి వర్గీకరణనకు సహకారం అందించారనీ వారు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల నోటిఫికేషన్ ను రద్దు చేసిన ఎస్సీ వర్గీకరణతో కూడిన నోటిఫికేషన్ను విడుదల చెసి రిజర్వేషన్ ను అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు దౌలయ్య, హన్మంత్, ఆనంద్, పోచారం, సాయిలు, బీజేపీ నాయకులు, ఏముల నవీన్, మోహన్ రావు, శ్యామల, పత్తి సతీష్, డాన్ రాజు, మామిడి శ్రీనివాస్, గంగాధర్, బజరంగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్పబస్తి'లో నివసించే కర్ణాటక వాసి రాజ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలుస్తూ వీవీఆర్ ఫౌండేషన్ తరఫున అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన వీవీఆర్ ఫౌండేషన్ సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, స్థానికులు రాజు, సురేష్ , బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బొల్లారంలో అస్తవ్యస్తంగా రోడ్ల నిర్మాణం: కౌన్సిలర్ గోపాలమ్మ



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నియోజకవర్గంలోనిబొల్లారం పరిధిలోని మిషన్ భగీరథ పేరుతో రోడ్లను ధ్వంసం చేయడంతో ఇప్పటికే మున్సిపల్ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు రెండో వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి థియేటర్ నుంచి గాంధీ చౌరస్తా వరకు కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తిగా నాసిరకంగా రోడ్ల నిర్మాణం చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బురద మట్టి పైనే నేరుగా సిమెంట్ కంకర పూసి రోడ్డు నిర్మాణం చేయడంపై కాంట్రాక్టర్'ను మందలించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని ఒక్కోచోట ఒక్కో విధంగా పనులు నిర్వహిస్తున్నారన్నాట్లు దీంతో భవిష్యత్తులో రోడ్లు ధ్వంసమై గుంతలయ్యే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అస్తవ్యస్తంగా నిర్మించిన రోడ్లు ప్రజలకు ఎంతకాలం అందుబాటులో ఉంటాయని ప్రశ్నించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేపట్టడంపై అధికారులు స్పందించి పర్యవేక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సంపత్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజు, వెంకటయ్య, దిగంబర్ , తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన నూతన సిబ్బంది




**వాస్త నేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బదిలీపై కార్యాలయానికి నూతన సిబ్బంది శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్'గా శ్యాంసుందర్, రాథోడ్ నూర్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ గా స్రవంతి, ఆఫీస్ సోబార్డినేట్ పాషా తదితరులు బాధ్యతలను స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, శంకర్ డిప్యూటీ తహసిల్దార్ పవర్ హిరలాల్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలోని తోషం గ్రామపంచాయతీలోని టాకీగూడ గ్రామంలో పోచమ్మ దేవాలయం నిర్మించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అంతకుముందు ఆలయంలో హెూమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు

## లబ్ధిదారులకి చెక్కు అందచేసిన మజ్దూర్ యూనియన్ నాయకులు



**వాస్తవ నేస్తం,బోనకల్:** మధిర సెక్షన్ పరిధిలో మోటమర్రి స్టేషన్'లో ఉద్యోగిగా పనిచేసిన అజయ్ కుమార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు సిసియాస్ నుండి మంజూరైన రూ.1 లక్ష 35 వేల చెక్కును మజ్దూర్ యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు శరత్, సిసియస్ డైరెక్టర్ అంజి యాదవ్, మజ్దూర్ యూనియన్ మధిర బ్రాంచ్ సెక్రటరీ సంపత్ రావు, చైర్మన్ వెంకట్, ప్రభాకర్,సిసియస్ డెలిగేట్ కిషోర్ జి,వినయ్, కుమార్, సురేష్, ముస్తఫా, రమేష్ బాబు, కృష్ణయ్య, నవీన్, సైదులు, యాకయ్య తదితరులు ఉన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com